నీరవనిశీధి. గడియారం ముల్లు చేసే శబ్దం తప్పించి మరేమీ వినిపించడం లేదు.

రాత్రి పన్నెండు దాటింది.


మరుసటి రోజుకి స్వాగతం పలుకుతోంది రాత్రి.

కాలగమనానికి నిలకడలేదు. అది ఆగదు. సాగిపోతూనే వుంటుంది.

ఆ సమయంలో తన గదికి కిటికీలోంచి శూన్యంలోకి చూస్తూ నిలుచుంది స్వప్న. "అక్కడేముంది?" ఏమీలేదు. తన బ్రతుకులాగే.

ఎప్పుడూలేని అలజడి ఆమెని కుదిపివేస్తోంది. "తానెందుకిలా అయిపోతోంది?" "నిన్నటి గురించిన ఆలోచనలు నమసి పోతున్నాయా?" "రేపటి గురించి ఆశలు మొలకలెత్తుతున్నాయా?" "ఏమిటీ వైపరీత్యం?"

గుండె దడదడలాడింది. నిన్న నేడు, రేపు, అంత



# లక్కవంటి తల్లి

కె. తాయారమ్మ

మీద.

చెయ్యి విదిల్చి కొట్టింది. రాధీకి తన మీద కోపం పోలేదు. ఏడుస్తున్న నవ్వేడి అవుతోంది. ఎందుకు?

ఎందుకో తనకు తెలుసు ! ఇలాంటి నంకట వరిస్థితి తను ఎదుర్కొంది.తను.. తను.. తన తల్లిలా చెయ్యకూడదు ! రాధీని విడిచి తన స్వార్థం చూసుకోకూడదు. తల్లి మీద తను పెంచుకున్న లాంటి ద్వేషం తన మీద తన బిడ్డ పెంచుకోకూడదు.

"రాధీ నన్ను క్షమించు !" హృదయపు అట్టడుగు పొరల్లోనే ఆగిపోయింది ఆ మాట.

ఆ రాత్రి కూడా నిశ్శబ్దంగా దొర్లిపోతోంది.

అప్పుడు గుర్తొచ్చింది ఆ రోజు వచ్చిన ఉత్తరం గురించి. ఉత్తరం గురించి ఆలోచన రావడం వింతగా ఉంది. ఇదివరకు ఎన్నో ఉత్తరాలొచ్చేయి. కాని వాటిని ఏనాడూ చదవలేదు. ఎందుకో ఈనాడు ఉత్తరం చదవాలనిపిస్తోంది.

మెల్లగా లేచింది. టేబుల్ సొరుగులోదాచి ఉంచిన ఉత్తరాన్ని తీసింది. కవరు విప్పింది.

ట్యూబ్‌లైటు వెలుగులోఅక్షరాల వెంట వరుగులు తీస్తున్నాయి చూపులు.

"భగవంతుడు నీకు చేసిన అన్యాయానికి చాలా బాధవడుతున్నాను ! నిన్ను చూడాలనీ, నీ కన్నీరు నా చేతులతో తుడవాలనీ నా మనస్సు ఆరాటవడిపోతోంది ! కాని స్వప్నా నువ్వు నన్ను కఠినంగా.శిక్షించావు ! ఆ రోజు నీకు గుర్తుందా స్వప్నా? నువ్వు నన్ను విడిచివెళ్లే రోజు నువ్వు నన్ను ఎంత కర్కశంగా శపించావో? ఈ జన్మలో నా ముఖం నీకు చూపవద్దన్నావు ! ఒకవేళ అలా జరిగితే నువ్వే ఈ లోకంలో ఉండనన్నావు !

"నీ చావుని నేనుకోరలేను పాపా ! అందుకే నీ కెంత కష్టం వచ్చినా నీఛాయలకి కూడా రాలేకపోయాను !

"స్వప్నా ఇన్నేళ్లలో నీకెన్నో ఉత్తరాలు రాశాను ! కాని ఒక్కదానికీ నువ్వు జవాబు రాయలేదు. బహుశా వాటిని నువ్వు చదివి ఉండవేమో" పాపా నిన్ను ఏ విధంగానూ శాసించే అధికారం నాకు లేదు ! ఈ ఉత్తరమైనా నువ్వు చదువుతావో చదవవో? రాధీ ఎలా ఉంది?

నువ్వు తల్లిగా చూడలేని తల్లి నిశ్చల"

మళ్ళీ చిన్న కసిలాంటిది బయలుదేరింది స్వప్నలో. తల్లి తన దారితను వెతుక్కుని సుఖవడుతోంది. తను బిడ్డ మీద మమకారంతో మధనవడిపోతోంది.

తనకి ఆ రోజు బాగా గుర్తు స్వప్నా... ఏ తల్లీ ఏ బిడ్డనీ అడగకూడని ప్రశ్న ఇది.

"విశ్వమూర్తిగారి మీద నీ అభిప్రాయం ఏమిటి?"

"ఏ విశ్వమూర్తిగారు?"

"ప్రొఫెసర్ విశ్వమూర్తిగారు !"

"ఆయన ఈ ఇంటికి రావడమే నాకు ఇష్టం లేదు ! ఏం? ఎందుకని?"

"నా ఫ్రెండ్స్‌లో నా కెంత అవమానంగా ఉందో తెలుసా?" చేతులలో ముఖం దాచుకుని ఏడ్చింది తను.

"స్వప్నా !" తల్లి అవాక్కయింది.

రోజులు నిస్సారంగా దొర్లిపోతున్నాయి. తనలో అంతరంగ మధనం ప్రారంభమయింది.

ఎదిగీ ఎదగని వయస్సు. వదవ తరగతి వరీక్షకి ఏదోలా చదువుతోంది. "ఆ విశ్వమూర్తిగారు ఇంటికి ఎందుకొస్తున్నారు? "నాకు ఆయనంటే అసహ్యం !"

'నేను పిహెచ్ చేస్తున్నాను. నీకు తెలుసు ! ఆయన సహాయం నాకు అవసరం.

"చేసే లెక్చరర్ ఉద్యోగం చాలు. ఇంకా పిహెచ్.డి దేనికి ఎకసెక్కం ధ్వనించింది తన గొంతులో.

మౌనం మహించింది తల్లి.

"ఆ రోజు ఇంట్లో తుఫాను బీభత్సం. ఇది నిజమేనా? తల్లిని నిలదీసింది.

"ఏది?"

నువ్వూ విశ్వమూర్తిగారూ పెళ్లి చేసుకోబోతున్నారటగా?"

"దోషిలా తలవంచుకుంది తల్లి. కొంతసేపటికి తిరిగి అంది". ఊరంత కోడైకూస్తోంది. ! ఆ మాటలు వినలేకపోతున్నాను. మమ్మీ నువ్వు మా డాడీకి ద్రోహం చేస్తున్నావు. ఏ తల్లీ బిడ్డకు చెయ్యకూడని అన్యాయం చేస్తున్నావు !"

"నిన్ను ఆయన బిడ్డగా స్వీకరిస్తానన్నారు !"

విశ్వమూర్తిగారిని తండ్రిగా అంగీకరించలేను. జీవితంలో నీ ముఖం నాకు చూపించకు. కోపంతో నానమ్మ తాతయ్యల దగ్గరకి పారిపోయింది.

వాళ్ల కళ్లలోకి వెలుగొచ్చింది. తనలో వాళ్ల కొడుకుని చూసుకున్నారు. బి.ఎ. వరకూ చదివించారు. పెళ్లి చేసేరు. పెళ్లి కొడుకు చిరంజీవి ! తల్లి వారసత్వపు సంపదే తనకీ లభించింది.

తన బిడ్డ కూడా తననుండి పారిపోతుందా? బాగా పొద్దెక్కాక నిద్రలేచింది స్వప్న.

ఎప్పుడు వచ్చాడో ఏమో సురేంద్ర హాల్లో సోఫాలో కూచుని ఉన్నాడు.

"మీ...రు.. మీరు.. ?" నసిగింది.

"ముఖ్యమైన వని మీద వచ్చాను !"

"ఐసీ !" కూర్చోండి వస్తాను టూత్ బ్రష్ చేత్తో పట్టుకుని పెరట్లోకి నడిచింది. అక్కడి దృశ్యం ఆమెని విచలితురాల్ని చేసింది.

రాధీ పాత ఉత్తరాలన్నీ కుప్పపోసి కాలుస్తోంది. అందులో తను చదవకుండా విడిచిపెట్టిన తల్లి రాసిన ఉత్తరాలే ఎన్నో ఉండి ఉంటాయి. గాఢ నిస్వనం వెలువడింది స్వప్న నుండి.

రాధీ చిత్రంగా తిరుగుబాటు చేస్తోంది.

సురేంద్ర కి కాఫీ అందించి తనూ తీసుకుని అతని ఎదురుగా కూచుంది. లోపల రాధీ కాఫీ తాగుతోంది.

"నేను ఊరు వెళ్తున్నాను. వచ్చేసరికి వారం పట్టవచ్చు. "స్వప్నా సూటిగా ఒక్కమాట అడుగుతున్నాను సమాధానం చెప్పండి !"

"ఏమిటది?"

"మీరు మళ్లీ పెళ్లి ఎందుకు చేసుకోకూడదు? ప్రశ్నించి కాఫీ గడగడ తాగేసేడు.

లోపల గాజు కప్పు వగిలిన శబ్దం.

"మీ కిష్టమైతే నేను మిమ్మల్ని..." ఇంతకాలం అన్యాపదేశంగా,ఏదో మాదిరీగా అడిగే అతను ఈ రోజు సూటిగా అడుగుతున్నాడు.

"నన్ను క్షమించండి. నా పాపకి అన్యాయం చెయ్యలేను.

అతను వెళ్లడానికి లేచాడు.

"బాగా ఆలోచించండి ! మీ కోసం నా హృదయ కవాటాలు తెరిచే ఉంటాయి."

అతనూ వెళ్లిపోయాడు.

మళ్లీ అంతరంగ మధనం ప్రారంభమయింది.

వారం రోజులు గడిచేయి. సురేంద్ర వచ్చేడు. యాంత్రికంగాఆఫీసుకి వెళ్లివస్తోంది.

ఆ రోజు ఉత్తరం వచ్చింది. ఆత్రుతగా విప్పింది దాన్ని. "స్వప్నా. ఒక మాట విన్నానునిజమేనా? సహృదయుడైన వ్యక్తి లభించినవుడు ముందడుగు వెయ్యడమే మంచిదనిపిస్తోంది నాకు ! సురేంద్ర నా స్నేహితుడు చాలా మంచివాడు. ఇక్కడ నించే అక్కడికి వచ్చేడు. ఇక్కడ మా ఎదురింట్లో ఉండేవాడు. ఆలస్యం చెయ్యకు స్వప్నా. సురేంద్ర తోనే జీవితాన్ని వంచుకో ! ఒంటరి బతుకు ఎంత కష్టమో నీకు తెలియదు !

ఇట్లు

నీ తల్లి నిశ్చల

మరొక్క నెలలో అతి నిరాడంబరంగా గుడిలో దండలు మార్చుకున్నారు సురేంద్ర, స్వప్నలు.

"రాధీ నా బిడ్డ ! అన్నాడు సురేంద్ర.

"కాదు; నా బిడ్డ ! అంది అప్పుడే అక్కడకు వచ్చిన వ్యక్తి. ఉలిక్కిపడి అటువైపు తిరిగింది స్వప్న. నవ్వుతూ చూస్తూ ఉండిపోయాడు సురేంద్ర.

ఆమె నిశ్చల.

"పాపా ! నా ముఖం నీకు చూపించవద్దన్నావు. కానీ ఈ శుభ సమయంలో అలా చేయ్యలేకపోయాను.

"స్వప్నాపావని నాతో తీసుకువెళ్తాను ! "మీ వైవాహిక జీవితాన్ని పండించుకోండి ! ఈ వయసులో ఒంటరిగా ఎలా గడవడమో అనుకున్న నాకు భగవంతుడే రాధీని ప్రసాదించాడు.

"ఆయనేరీ?"

"ఎవరు?"

"విశ్వమూర్తిగారు !"

"విదేశాలలో ఉన్నారు !"

"ఇద్దరూ కలిసి వస్తారనుకున్నాను !"

"ఆ అవకాశం లేదు !"

"ఏం ఎందుకని?"

"విశ్వమూర్తిగార్ని నేను పెళ్లి చేసుకోలేదు !" రాధీ చెయ్యి పట్టుకు నడిపించుకుపోతూ నిశ్చల అంది. ●

**దురాశ దు:ఖమునకు చేటు**

"ఏరా రాము, క్లాస్‌లో నీ కొక్కడికే తెలుగులో నూటికి అయిదు మార్కు లొచ్చింది ! అందరితోపాటు ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని ఆశపడాలి !" అన్నారు మాస్టారు.

మీరేకదా, సార్ ! "దురాశ దు:ఖమునకు చేటు" అన్నారు. అందుకే ఎక్కువ మార్కులు తెచ్చుకోవాలని లేదు" అన్నాడు రాము.

జి. మానస [గుంటూరు]

**కంట పడి...**

రామారావు : పోయిన వారం మా ఆవిడ కంట్లో చెత్త పడింది. డాక్టర్ దగ్గరికి వెళ్తే 50 రూపాయలు బిల్లయింది.

సుబ్బారావు : అదృష్టవంతుడివి. నిన్న మా ఆవిడ కంట్లో పట్టు చీర పడింది. దాని బిల్లు రెండు వేలు మరి.

శ్రావ్య [సికిందరాబాద్]